విలేకరులు కావలెను

తేజ దినపత్రికకు

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని
మల్యాల, కొడిమ్యాల, బోయినపల్లి ,
చిరుమామిడి, సుల్తానాబాద్
వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని..
ములుగు, భద్రాచలం, వైరా, ఖమ్మం, భూపాలపల్లి, కాటారం, వరంగల్,
మహబూబాద్, పరకాల మండలాలకు విలేకరులు కావలెను

సెల్ 90006 88122



తెలంగాణ తేజ

ప్రాంతీయం

○ కరీంనగర్ ○ వరంగల్ ○ నిజామాబాద్
○ ఆదిలాబాద్ ○ ఖమ్మం ○ మెదక్
○ మహబూబ్‌నగర్ ○ నల్లగొండ

శుక్రవారం 26-09-2025 పేజీలు : 8 Follow :www.telanganateja.com





సిరిసిల్ల : స్థానిక ఎన్నికల ప్రక్రియ వేగవంతంగా ముందుకు సాగుతోంది. ఇప్పటికే సర్పంచ్, వార్డు సభ్యులు, పరిషత్‌ల ఓటర్ల తుది జాబితాలు వెల్లడించారు. ఇదే క్రమంలో స్థానిక ఎన్నికల్లో కీలక ఘట్టమైన రిజర్వేషన్ల ప్రక్రియ మూడు రోజులుగా కలెక్టర్ నేతృత్వంలో అత్యంత గోప్యంగా కసరత్తు పూర్తి చేసినట్లు సమాచారం. బుధవారం ఉదయం మిగిలిన వార్డుల రిజర్వేషన్లు కూడా పూర్తిచేసి సీల్డ్ కవర్లో భద్రపరిచి ఉంచారు. ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఆయా కులాల నిష్పత్తి ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ల ప్రక్రియ చేపట్టారు. 2024 సంవత్సరంలో చేపట్టిన కులగణన ప్రకారం 42 శాతం బీసీ రిజర్వేషన్లు, 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థలు రిజర్వేషన్లు కల్పిస్తున్నారు.

**రిజర్వేషన్లపై నేతల ఆరా..**

స్థానిక సంస్థల రిజర్వేషన్ల ప్రక్రియపై రాజన్న సిరిసిల్ల జిల్లాలో అధికార యంత్రాంగం పూర్తిచేస్తున్న క్రమంలో వివిధ పార్టీల నాయకులు ఆశావహులు ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచ్ రిజర్వేషన్లు ఎలా వచ్చాయనే దానిపై ఆరా తీస్తున్నారు

## గొప్ప మానవతావాది దీన్ దయాళ్ అంత్యోదయ సిద్ధాంతకర్త

**పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసిన కేంద్ర మంత్రి**



తేజ న్యూస్ (కరీంనగర్ ప్రతినిధి) "కొందరు మరణించే వరకు జీవిస్తారు. కొందరు మరణించాక కూడా జీవిస్తూనే ఉంటారు. రెండో కోవకు చెందిన గొప్ప వ్యక్తి, మానవతావాది పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ. నవజ్యోల భారత మహానాయకుడు. మహోన్నతమైన ఈ శతాబ్దపు రుషి. గొప్ప రచయిత. పాత్రికేయుడు. రాజనీతిజ్ఞుడు. ఏకాత్మతా మానవతా సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహోన్నతుడు."అని శ్లాఘించారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. ఈరోజు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేశారు. అనంతరం దీన్ దయాళ్ సేవలను స్మరిస్తూ ప్రకటన విడుదల విడు దల చేశారు. "ఈ దేశంలో భోజనం లేకు ండా ఏ ఒక్కరూ అలమటించకూడదనే ఉద్దేశంతో అంత్యోదయ సిద్ధాంతాన్ని తీసుకొచ్చిన మహనీయుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ. అధికారమే పరమావధిగా కాకుండా సేవే లక్ష్యంగా రాజకీయాలను కొనసాగించాలని చెప్పిన గొప్ప వ్యక్తి"అని కొనియాడారు. దేశ రక్షణ కోసం నిరంతరం సిద్ధంగా ఉండాలని భారత సైన్యంతోపాటు జన సంఘ్ కార్యకర్తలను కూడా పాకిస్తాన్ తో జరిగిన యుద్ధానికి పంపిన గొప్ప దేశభక్తుడు దీన దయాళ్ అని పేర్కొన్నారు

# సెప్టెంబర్ నేడు26న జూనియర్ కళాశాలలో మెగా తల్లితండ్రుల అధ్యాపకుల సమావేశం

### జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన



తెలంగాణ తేజ సెప్టెంబర్ - 25పెద్దపల్లి ప్రతినిధి : సెప్టెంబర్ నేడు 26న జూనియర్ కళాశాలలో మెగా తల్లితండ్రుల - అధ్యాపకుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన గురువారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా లోని 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకుల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 26న ఒకేసారి తల్లితండ్రుల - అధ్యాపకుల పరస్పర సమావేశం నిర్వహి ంచడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం ద్వారా విద్యార్థుల విద్యా ప్రగతి క్రమశిక్షణ హాజరు సమగ్ర అభివృద్ధిపై చర్చలు జరుగనున్నాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లితండ్రులు, అధ్యాపకులు సహకారం అత్యంత కీలకమని, ఈ సమావేశాల ద్వారా విద్యా ప్రమాణాలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు. తల్లితండ్రుల, అధ్యాపకుల సమావేశానికి తల్లితండ్రులకు ఆహ్వాన పత్రికల ద్వారా ఆహ్వానించామని, తల్లితండ్రులు తప్పని సరిగా ఈ సమావేశానికి హాజరై విద్యార్థుల అభ్యున్నతికి సహకారం అందించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నూతన గౌడ సంఘం కమిటీ ఏర్పాటు



రామగిరి తెలంగాణ తేజ :02

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ నూతన గౌడ సంఘం కమిటీ ఎన్నిక జరిగింది. గురువారం గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాల యంలో గౌడ సంఘం సభ్యులు సమావేశం అయ్యారు. నూతన అధ్యక్షునిగా నగునూరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ముక్కెర సత్తయ్య, కోశాధికారిగా కెక్కర్ల మోహన్, కార్యదర్శిగా ముక్కెర కొమురయ్య ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ముక్కెర శంకర్, కెక్కర్ల నగేష్, కెక్కర్ల సతీష్ ముక్కెర సతీష్, పబ్బా మొగిలి, దాసరి రవి ఎన్నికైనారు. గౌడ సంఘం అభివృద్ధి కొరకు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కెక్కర్ల రాములు, ముక్కెర ఓదెలు,జంగేటి కుమార్, కెక్కర్ల రమేష్, కెక్కర్ల చిన్న సమ్మయ్య,మోత్కూరి శ్రీనివాస్, జంగేటి సత్తయ్య, ముక్కెర కిష్టస్వామి, కెక్కర్ల సారయ్య,ముక్కెర చిన్న, తాండ్ర లక్ష్మీ రాజాం, వడ్లకొండ తిరుపతి, ముక్కెర హరీష్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ బాలనాగు



కరీంనగర్, సెప్టెంబర్, 25, ( తేజ న్యూస్)

నానాటికి పెరిగిపోతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి, పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ శ్రీమతి బాలనాగు అన్నారు. "స్వచ్ఛత హీ సేవ" కార్యక్రమంలో భాగంగా గురు వారం స్థానిక బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కరీంనగర్ రీజినల్ బిజినెస్ కార్యాలయ అధికారులు సిబ్బందితో కలిసి 'ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్' నినాదంతో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకర సమాజాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. పర్యావరణాన్ని కాపాడడాన్ని ప్రతి ఒక్కరూ తమ జీవి తంలో అంతర్భాగంగా చేసుకోవాలని సూచించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏడాదిలో 100 గంటలు పర్యావరణ పరిరక్షణలో భాగంగా శ్రమదానం కోసం వెచ్చిస్తామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 17 వ్యాపార ప్రాంతీయ కార్యాలయాలు, 934 శాఖలతో కొనసాగుతున్న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కేవలం వ్యాపారానికే పరిమితం కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాలో చురుకుగా పాల్గొంటున్న విషయాన్ని గుర్తు చేశారు.కేంద్ర ప్రభుత్వం 50%, ఎస్బిఐ 35%, రాష్ట్ర ప్రభుత్వం 15%వాటాతో ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలలో సేవలు అందిస్తున్న టీజీబి 2024-25 ఆర్థిక సంవత్సరంలో 73,791 కోట్ల వ్యాపారంపై 675 కోట్ల నికర లాభాన్ని ప్రకటించిందన్నారు.'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమంలో భాగంగా వర్షాన్ని లెక్కచేయకుండా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెదారాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో సిఎంబి విజయ్ సింగ్, ఎస్ ఎం ఓ సుబ్బారావు, చీఫ్ మేనేజర్ రమణారెడ్డి,సీనియర్ మేనేజర్ మురళీధర స్వామి, మేనేజర్ కొండపల్కల వేణుమాధవ్ , సాయి కిరణ్ రెడ్డి, పలువురు మేనేజర్లు, రీజినల్ బిజినెస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

### ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్




తెలంగాణ తేజ సెప్టెంబర్ - 25పెద్దపల్లి ప్రతినిధి : ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండే జర్నలిస్ట్ లు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ అన్నారు. గురువారం రోజున మంథని ప్రెస్ క్లబ్‌లో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ శిబిరంలో ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు, డాక్టర్ దీక్షిత్ 120 మందికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బి పి,ఈ సిజి, 2 డి కో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేసి ఆరోగ్య సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లా డుతూ మంథని ప్రెస్ క్లబ్ జర్నలిస్ట్ లతో పాటు స్థానిక ప్రజలకు సూపర్ స్పెషాలిటి వైద్య సేవలు అందిం చాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటి వైద్య సేవలు అందు బాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు బర్ల సంపత్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సహాయ కార్యదర్శి గంధం అంజి బాబు, కోశాధికారి తగరం రాజు, సీనియర్ జర్నలిస్టులు కొమురోజు మారుతీ, కొమురోజు చంద్రమోహన్, అంకరి ప్రకాష్, కంది కృష్ణారెడ్డి, ఆర్ల బాపు, పెండ్యాల రామ్ కుమార్, లక్కాకుల నాగరాజు, బాసాని సాగర్, ఒజ్జల శ్రీనివాస్, లింగాల సురేష్, దొరగోర్ల రవీందర్, కేసరపు రవి, బండారి సమ్మయ్య, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహితాపూర్ కనకదుర్గ దేవికి 108 బోనాల సమర్పణ



**(తెలంగాణ తేజ రాయికల్ సెప్టెంబర్:25)**
రాయికల్ మండలంలోని మహితాపూర్ శ్రీగిరి పర్వతంపై కొలువుదీరిన కనకదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు అమ్మవారు కాత్యాయని దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు క్యాషనూరి మఠం జగదీశ్వర్ నిత్య కుంకుమార్చన, పంచామృతాలతో అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులు గ్రామం నుండి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీగిరి పర్వతానికి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కనకదుర్గాదేవికి 108 బోనాలు సమర్పించారు .గ్రామస్తుల ఒదరికి ఆయురారోగ్యాలు కలగాలని,కోరిన కోర్కెలు తీర్చేందుకు అమ్మవారికి బెల్లంతో చేసిన అరవన్నం పెరుగును నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గాదేవి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాజనాల మధు కుమార్,ఉపాధ్యక్షులు వంగ మల్లయ్య, ప్రధానకార్యదర్శి శివనీతి అమరేందం ,కోశాధికారి నాగిరెడ్డి రఘుపతి,మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# పోషణ మాస ఉత్సవాలు



**(తెలంగాణ తేజ రాయికల్ సెప్టెంబర్:25)**
రాయికల్ పట్టణంలోని మున్సిపల్ లో మినీ అంగన్ వాడి సెంటర్ నందు పోషణ మాసము నిర్వహించడం జరిగినది. నెలరోజుల లో చేయవలసిన షెడ్యూలు ప్రకారంగా ఈరోజు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేలా అవగాహన సమావేశాలు నిర్వహించడం పై అవగాహన మీటింగ్ ఏర్పాటు చేయడము మరియు ప్రదర్శనలో భాగంగా ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యములు,పప్పులు, పండ్లు, పాలు, పెరుగు, బెల్లంతో చేసిన పదార్థములపై అవగాహన కల్పించడం జరిగింది. మరియు ప్రతిజ్ఞ చేయించడము జరిగినది. ఈ కార్యక్రమమునకు కిశోర బాలికలు గర్భిణీ స్త్రీలు బాలింతలు తల్లులు, పిల్లలు ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, ఏఎన్ఎం గార్లు విజయలక్ష్మి,ఫాతిమా ఆశ కార్యకర్తలు అంగన్వాడి టీచర్ మరియు అంగన్వాడి హెల్పర్స్ హాజరైనారు.

# పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## - జి.ఎంలు



**రామగిరి తెలంగాణ తేజ :01**
పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలనిలిరామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు.రామగుండం-3 అండ్ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని జిఎం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవా లో ప్రత్యేకంగా ,ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్, అనే కార్యమాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ రంగ సంస్థలలో ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 02వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపెయిన్ లో భాగంగా వివిధ గనులు, విభాగాలలోని కార్యాలయాలు, నివాస ప్రదేశాలతో పాటు పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.వెంకట రమణ, ఇంచార్జ్ ఎస్వోటుజిఎం బి.వి.సత్య నారాయణ, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**- సెంట్రల్ లైటింగ్ పనుల్లో నాణ్యత లేమి -సీసీ రోడ్ల నిధులు దుర్వినియోగం**

**- పనులను త్వరగా పూర్తి చేయాలి**

**- రేణుక అక్షర మహిళా మండలి సభ్యుల డిమాండ్ - మున్సిపల్ కమిషనర్ కు వినతి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో తెలంగాణ తేజ న్యూస్**
మణుగూరు మండలం మున్సిపా లిటీ పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల నిర్మాణా ల్లో నాణ్యత ప్రమాణాలు కాంట్రాక్టర్లు కచ్చితంగా పాటించాలని, రేణుక అక్షర మహిళా మండలి సభ్యుల డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలోని పలు ప్రాంతాలలో సిసి రోడ్లు, సెంట్రల్ లైటింగ్ అభివృద్ధి పనుల పురోగతిని వారు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, సెంట్రల్ లైటింగ్ పనులలో నాణ్యత లేమి కనిపిస్తుందని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో మహిళా సంఘం మండల అధ్యక్షురాలు పూనెం సరోజ, సీనియర్ నాయకురాలు షబానా విలేకరుల తో మాట్లాడారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, సిబ్బంది వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ తడి, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించే విధంగా చూడాలన్నారు. రాజీవ్ గాంధీ నగర్ లో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా కమిషనర్లు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.అలాగే మునిసిపా లిటీలో నిర్మిస్తున్న సెంట్రల్ లైటింగ్, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు లోపించాయని ఆరోపించారు. నాసిరకం విద్యుత్ పరికరాల వాడకం వంటి లోపాలతో సెంట్రల్ లైటింగ్ పనులు సాగుతున్నాయని, దీనికి కొందరు అధికారులు కమీషన్ల కోసం కక్కుర్తి కారణమని పేర్కొన్నా రు. మరోవైపు సిసి రోడ్ల పనులలో అధికా రులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కొందరి అండదండలతో నాసి రకంగా పనులు జరుగుతున్నాయని,ఈ పనులపై విచారణ జరిపించి గుత్తేదారులు, ఏఈపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నాసిర కంగా అభివృద్ధి పనుల ను చేపట్టి ప్రజాధనం వృథా చేస్తే స హించేది లేదని, హెచ్చరించారు.త్వరలోనే క్వాలిటీ కంట్రోల్ అధికారులకు, మున్సిపల్ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యత ప్రమాణాలు పాటించే లా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో రేణుక అక్షర మహిళా మండలి నాయకులు బొడ్డు సౌజన్య, కోరి శ్యామల, రెడ్డిబోయిన రేణుక, దేరంగుల సుజత,కన్నాపురం వసంత, దాకూరి సౌజన్య, బాడీష పార్వతి,కన్నాపురం శైలజ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు

# గాలిపల్లి విద్యార్థుల ఎంపిక




(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) సెప్టెంబర్ 25 , కబడ్డీ అసోసియేషన్ 35 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనరని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని, ఫిజికల్ డైరెక్టర్ సాన బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలుర విభాగంలో 10 వ, తరగతి చదువుతున్న బుర్ర హర్షవర్ధన్, సుధగోని అఖిల్, చక్రాల వినయ్, బాలికల విభాగంలో కేశవేని అన్విత, ఎండ్ర సంజన ఎంపికైనారు. ఈ నెల 18 న, సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచి ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లాలోని ముప్కాల్ మండల కేంద్రంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటున్న విద్యార్థులను అమ్మ ఆదర్శ కమిటి చైర్పసన్ బట్టు పద్మ శ్రీనివాస్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ ఎండ్ర ప్రమోద,ఉపాధ్యాయ బృందం, ఈ తరం యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు గోవికారి నరేష్, ఎండ్ర సాయి గణేష్, సీనియర్ క్రీడాకారుడు కేశవేని శ్రీనివాస్ (బుల్లెట్),ఈతరం యువజన సంఘం వ్యవస్థాపకులు, ఎండ్ర నారాయణ, ఈతరం యువజన సంఘం సభ్యులు వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు అభినందించారు.

## స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయండి

**దేశాభివృద్ధికి పాటుపడండి**

**ప్రజలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు**

**స్వరాజ్ ట్రాక్టర్లను పంపిణీ చేసిన కేంద్ర మంత్రి**



**తేజ న్యూస్ ( కరీంనగర్)**

స్వదేశీ వస్తువులనే వాడాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మన దేశంలో తయారు చేసిన వస్తువులు కొనుగోలు చేయడం ద్వారా స్థానిక కంపెనీలు, చిన్నతరహా వ్యాపారాలు బలపడతాయని, ఉద్యోగావకాశాలు పెరుగుతాయని తెలిపారు. స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని, డబ్బు దేశంలోనే చలామణి అవుతుందని పేర్కొన్నారు. స్వయం సమృద్ధి చెందిన దేశంగా (ఆత్మ నిర్భర భారత్) అభివృద్ధి చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సంపూర్ణ మద్దతివ్వాలని కోరారు. జీఎస్టీ సంస్కరణల ఫలితంగా 'స్వరాజ్ సంస్థ' ట్రాక్టర్ ధర రూ.40 వేల నుండి రూ.80 వేల వరకు తగ్గిన నేపథ్యంలో పలువురు రైతులు వాటిని కొనుగోలు చేశారు. స్వరాజ్ ట్రాక్టర్స్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు ఆయా ట్రాక్టర్లను కేంద్ర మంత్రి చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఆయా రైతులతో, డీలర్స్ తో మాట్లాడి ఒక్కో ట్రాక్టర్ పై ఎంత ధర తగ్గిందని ఆరా తీశారు. జీఎస్టీ సంస్కరణలవల్ల తాను కొన్న ట్రాక్టర్ ధర రూ.10 లక్షల 50 వేలు ఉండగా, ప్రస్తుతం రూ. 9 లక్షల 80 వేలకే వచ్చిందని తద్వారా రూ.70 వేలు ఆదా అయ్యాయని మక్కపల్లికి చెందిన రైతు అఖిల్ చెప్పారు. మానకొండూరు మండలం లింగాపూర్ కు చెందిన అనిల్ కుమార్ అనే రైతు మాట్లాడుతూ జీఎస్టీ వల్ల తనకు రూ.50 వేలు ఆదా అయ్యిందన్నారు. నుస్తులాపూర్ కు చెందిన వెంకటేశ్ యాదవ్ మాట్లాడుతూ తాను ట్రాక్టర్ కొనడంవల్ల రూ.50 వేలు ఆదా అయ్యిందన్నారు. స్వరాజ్ ట్రాక్టర్ డీలర్ వెంకట్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో స్వరాజ్ కు చెందిన వివిధ రకాల ట్రాక్టర్లు ఒక్కో దానిపై సగటున రూ.40 నుండి రూ.80 వేలదాకా తగ్గింపు జరిగిందన్నారు. తద్వారా ట్రాక్టర్స్ సేల్స్ బాగా పెరిగాయని, రైతులు కూడా చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా వారంతా కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ జీఎస్టీవల్ల కలుగుతున్న ప్రయోజనాలను మీ చుట్టుపక్కలనున్న వారందరికీ వివరించాలని వారిని కోరారు.


# కోల్ ఇండియా స్థాయిలో రాణించాలి : - జిఎంలు



**రామగిరి తెలంగాణ తేజ :03** కోల్ ఇండియా స్థాయిలో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు అన్నారు .రామ గుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కంపెనీ స్థాయి షటిల్ బ్యాట్మెంటన్, టేబుల్ టెన్నిస్ పోటీలను కమ్యూనిటీ హాల్, సి.ఇ.ఆర్ క్లబ్ నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు ముఖ్య అతిథులుగా పాల్గొని, పతాకావిష్కరణ గావించి ప్రారంభించారు.ఈ పోటీల్లో బెల్లంపల్లి ,- మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం -1 అండ్ 2 , రామగుండం 3 - భూపాలపల్లి, మణుగూరు,- ఇల్లందు, కార్పోరేట్ - కొత్తగూడెం ఆరు రీజియన్ల నుండి సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దారుఢ్యం తోపాటు, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఉద్యోగుల క్రీడల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి క్రీడా కారుడు నైపుణ్యాన్ని పెంచుకొని రాణించాలని, ఆరోగ్యమైన ఉద్యోగులు ఉంటే, ఆరోగ్య సింగరేణి గా ఉంటుందన్నారు.కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని అన్నారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి పి.మహేందర్, ఎస్వోటుజిఎం లు బండి నారాయణ, బి.వి.సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయిస్వరూప్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ రమేష్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, ఇతర అధికారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# దుబ్బాకలో వేడేక్కిన రాజకీయం

**తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**




దుబ్బాక నియోజకవర్గం లో రాజకీయం వెడెక్కు తోంది... రాజకీయా ప్రధాన పార్టీ లో గ్రామాలల్లో చర్చ మొదలు ఐయ్యింది. అధికారపార్టీ కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చుట్టే రాజకీయం తిరుగుతోంది. పదవుల కోసం ఆశవహులు అయన చుట్టు తిరుగుతు న్నారు. స్థానిక ఎన్నికలు సమీపనిస్తునంతో రాజకీయంజోరు లో కొనసాగుతుంది. అధికార పార్టీలో చేరేందుకు ఆయా బడా లీడర్లు పోటీపడు తున్నారు. అధికార పార్టీ కాంగ్రెస్ స్థానిక ఎన్నికల్లో సత్తా చూపేందుకు కసరత్తు మొదలుపెట్టారు. నియోజకవర్గంలో అన్ని స్థానాలు గెలిచేందుకు శ్రీనివాస్ రెడ్డి ప్రయ త్నాలు కొనసాగిస్తున్నట్లు సమా చారం. ఇటు భారత రాష్ట్ర సామితి శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఇప్పటికే అభ్యర్థుల గురించి ప్రతి మండలం లో ఒక సర్వే చేయించార అని స్థానిక భారత రాష్ట్ర సామితి నాయకులు చెప్పారు. దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి %దీ=రా% పార్టీ జిల్లా అధ్యక్షులు కూడా సిద్దిపేట జిల్లా పరిషత్తోపాటు ఎంపీపీలో జడ్పిటిసిలు సర్పంచులు గెలిచేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకతను టిఆర్ఎస్ పార్టీ అనుకూలంగా మార్చుకునేందుకు టిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు సైతం బిజెపి పార్టీ గెలుపు కోసం కార్యకర్తలకు నాయకులకు పలు సూచనలు సైతం చేస్తున్నారు. నియోజకవర్గం లో జోరుగా చర్చ మొదలు అయ్యింది మరి దుబ్బాక నియోజకవర్గప్రజలు ఎవరికి పట్టం కడుతారో వేచి చూడాలి ఇది దుబ్బాక నియోజకవర్గం ప్రధాన పార్టీ లల్లో ఒక చర్చ... ఏదేమైనా స్థానిక ఎన్నికల పోరులో డబ్బు మద్యం విచ్చలవిడిగా పంపిణీ సాగుతుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. డబ్బులు మద్యం లేకుండా ఓట్లు పడతాయో లేవో ఎదురుచూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది....